## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | శనివారం 11 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


## తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన యువకులు





**రన్ న్యూస్:వికారాబాద్: కొడంగల్:** నియోజకవర్గంలోని మద్దూర్ మరియు గుండుమాల్ మండలాల నుండి పలువురు యువకులు తెలంగాణ జాగృతి పార్టీలో రాష్ట్ర అధ్యక్షురాలు కవిత, నాయకత్వంలో పార్టీలో చేరేందుకు శుక్రవారం నాడు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈసందర్భంగా తెలంగాణ జాగృతి నారాయణ పేట జిల్లా పార్టీ అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఆయా మండలాల యువకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు తెలిపారు .పార్టీలో చేరిన వారిలో మద్దూర్ మండలం -- నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మనోజ్ గౌడ్,ఎం.రవి కుమార్ వంచర్ల మాధవ్,జీ. ప్రసాద్,భానుప్రకాష్ గౌడ్, సుదర్శన్, గోపాల్,మహేష్ గౌడ్,ఆనందం,రమేష్ గౌడ్ లాలూ,రంగా,ప్రభాకర్,దామోదర్,లుఅలాగే పల్లెర్ల,గ్రామానికి చెందిన హన్మంత్ గౌడ్,కృష్ణ గౌడ్,అంజిలయ్య గౌడ్,గొల్ల వెంకటేష్,హరి గౌడ్, ప్రవీణ్, దామగ్నపూర్ నుండి నర్సిములు, హన్మంత్ గౌడ్, సాయప్ప,ఎం.మహిపాల్ చంద్రప్ప, గుండుమాల్ నుండి, రమేష్ గౌడ్, సాయిరాం గౌడ్, కర్ణాకర్, అశోక్ గౌడ్, రఘునందన్,చేరారు. ఈకార్యక్రమంలో దామర్గిద్ద మండలం కాందెన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,ఉన్నారు. ఈసందర్భంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ జాగృతి సిద్ధాంతాలపై తమ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత లక్ష్యాలతో పనిచేస్తున్న తెలంగాణ జాగృతి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## ప్రపంచ హోమియోపతి జయంతి శుభాకాంక్షలు.

**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.**

వరంగల్ తూర్పు, జె. పి. ఎన్. రోడ్ లో ఉన్నటువంటి , ప్రముఖ విజయ హోమియోపతి క్లినిక్, ఆసుపత్రి వైద్యులకు, వరల్డ్ హోమియోపతి జయంతి సందర్భంగా డా "బొమ్మ భాస్కర్. డా "బొమ్మ రవి వారికి,వరల్డ్ హోమియోపతి జయంతి శుభాకాంక్షలు తెలిపి,శాలువతో సన్మానించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, పోలేపాక ప్రసాద్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## ప్రియురాలికి హెచ్ఐవీ రక్తం ఘటనలో విషాదం..

## అవమానం, బాధతో యువతి ఆత్మహత్య

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఇటీవల ఓ యువకుడు తన ప్రియురాలికి హెచ్ఐవీ ఇంజెక్షన్ ఇచ్చిన ఘటనలో విషాదం చోటుచేసుకుంది. పెళ్లికి నిరాకరించిందనే కోపంతో ఓ యువకుడు యువతికి బలవంతంగా హెచ్ఐవీ సోకిన రక్తాన్ని ఎక్కించగా, ఆ మనస్తాపంతో బాధిత యువతి తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చిన్ననాటి నుంచి ప్రేమించిన వ్యక్తే తన జీవితాన్ని ఇలా నాశనం చేశాడన్న బాధతో ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. జనగామ జిల్లాకు చెందిన యువకుడు హైదరాబాద్‌లో ట్రాన్స్‌పోర్ట్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. అతడి తల్లిదండ్రులిద్దరికీ హెచ్ఐవీ పాజిటివ్ ఉండగా, తండ్రి గతంలోనే మరణించాడు. సమీప బంధువైన యువతిని అతడు ప్రేమించగా, పెద్దలు కూడా పెళ్లికి అంగీకరించారు. అయితే, వివాహానికి ముందు యువతి తండ్రి జరిపించిన రక్త పరీక్షల్లో యువకుడికి కూడా హెచ్ఐవీ ఉన్నట్లు తేలింది. దీంతో యువతి కుటుంబ సభ్యులు ఈ పెళ్లిని రద్దు చేసుకున్నారు. కుమార్తె జీవితాన్ని తెలిసి నాశనం చేయలేమని, యువకుడి కుటుంబానికి వారు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వివాహం రద్దవడాన్ని జీర్ణించుకోలేకపోయిన నిందితుడు, తాను ప్రేమించిన యువతికి కూడా హెచ్ఐవీ సోకితే మరెవరూ పెళ్లి చేసుకోరని, అప్పుడు కచ్చితంగా తననే చేసుకుంటుందని వికృతంగా ఆలోచించాడు. మార్చి నెల 11న తన రక్తాన్ని సిరంజీలోకి తీసుకుని, యువతి ఇంటికి వెళ్లి ఆమె నిరాకరించడంతో బలవంతంగా ఆ రక్తాన్ని ఎక్కించి పారిపోయాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ప్రాణాంతక వ్యాధి సోకిందన్న ఆందోళన, సమాజంలో ఎదురయ్యే అవమానం తట్టుకోలేక ఆ యువతి ప్రాణాలు తీసుకోవడం అందర్నీ కలచివేస్తోంది. తన తప్పు లేకున్నా, ఆమె చనిపోయిందని తెలియడంతో స్థానికంగా విషాదం నెలకొంది. ఈ ఘటనలో ఆ యువకుడు దారుణమైన తప్పిదం చేశాడు. ప్రేమించిన యువతి హాయిగా ఉండాలని ఆలోచించలేదు. తన కుటుంబంతో పాటు తనకు హెచ్ఐవీ ఉందని గమనించి సైలెంట్ గా ఉండలేదు. అదే కారణంతో తనను రిజెక్ట్ చేయడం, పెళ్లి రద్దు కావడంతో ఆమెను ఎలాగైనా దక్కించుకోవాలని ప్రమాదకర హెచ్ఐవీ రక్తాన్ని ఆమెకు బలవంతంగా ఇంజెక్ట్ చేశాడు. అలా చేస్తే ఆమె నిజంగానే అతడ్ని పెళ్లి చేసుకుంటుందా?

## తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్



**హైదరాబాద్ రన్ న్యూస్** తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల కళాకారులతో కలిసి తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ రాష్ట్ర సంచాలకులు ఏనుగు నర సింహా రెడ్డి ఐఏఎస్ హైదరాబాద్ రవీంద్ర భారతి కళాభవన్ లోని కార్యా లయంలో నేడు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఆయన గౌరవార్థం శాలువా తో వివిధ జిల్లాల కళాకారులు సత్కరించి కళాకారుల సంక్షేమం కోసం గుర్తింపు కార్డులను జారి చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తీసుకున్నందుకు కృతజ్ఞతతో సన్మానించడం జరిగింది కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయడం పై ప్రియతమ ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఏ రేవంత్ రెడ్డి రాష్ట్ర సాంస్కృతి శాఖ మంత్రివర్యులు మాన్యశ్రీ జూపల్లి కృష్ణారావు గారికి ప్రత్యేకంగా తెలంగాణ జానపద సకల వృత్తి కళాకార సంఘం నుండి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు వారిని కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ నేత రాష్ట్ర కార్యదర్శి దాట్ల నిర్మల కోశాధికారి ఎద్దు మమత కల్పన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిద్దిపేట వరంగల్ జిల్లా కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## బీటెక్ అడ్మిషన్ల పేరిట భారీ మోసం.

విద్యార్థులను నిలువునా ముంచిన కిలాడీ మహిళ అరెస్ట్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 10.** హన్మకొండ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల ఎర 12 మంది అమాయక విద్యార్థుల నుంచి ఏకంగా రూ.14.81 లక్షలు వసూలు చేసి స్వాహా!..కాలేజీలకు నామమాత్రపు ఫీజుల చెల్లింపు మిగతా ఫీజు తల్లిదండ్రులు కడతారని యాజమాన్యాలను నమ్మించి సొమ్ముతో ఉడాయింపు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు. దీనదయాళ్ నగర్ లో ఉంటున్న నిందితురాలు కటకం స్వర్ణ రాణిని అదుపులోకి తీసుకున్న వైనం. పక్కా ఆధారాలతో నిందితురాలిని కోర్టులో హాజరుపరిచిన ఎస్ఐ కె.సతీష్ న్యాయస్థానం రిమాండ్ విధించడంతో నర్సంపేట సబ్ జైలుకు తరలింపు.

## హైదరాబాద్‌లో 75 శాతం రౌడీషీటర్లకు డ్రగ్స్ పాజిటివ్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రెగ్యూలర్ గా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు తనిఖీలు జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు ఒక భారీ ఆపరేషన్ చేపట్టారు. సిటీ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు, వారిలో డ్రగ్స్ అలవాట్లు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలు నగరంలోని నేరస్తులకు వణుకు పుట్టిస్తున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరం మొత్తం మీద సుమారు 1300 మంది రౌడీ షీటర్లను గుర్తించారు. వీరిలో ప్రాథమిక దశలో 250 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా,గ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రగ్స్ పరీక్షలు జరిపిన 250 మందిలో ఏకంగా 190 మందికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలడం కలకలం రేపుతోంది. అంటే దాదాపు 75 శాతం మంది రౌడీ షీటర్లు మత్తు పదార్థాలకు బానిసలయ్యారని స్పష్టమైంది. వీరిలో అత్యధిక శాతం మంది గంజాయికి అలవాటు పడినట్లు పోలీసులు గుర్తించారు.

## జీవన్ రెడ్డి రాజ్యసభ పదవి వదులుకొన్నారు

**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన టి జీవన్ రెడ్డి త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి పార్టీని వీడటం బాధాకరమని, ఓ మంచి అవకాశాన్ని కోల్పోయారని నేతలు చెబుతున్నారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడటంపై దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్లడం ఒక తొందరపాటు చర్య అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే దానం నాగేందర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను పార్టీలోనే కొనసాగేలా చేసేందుకు చివరి నిమిషం వరకు ఎంతో ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి తదుపరి విడతలో రాజ్యసభ సీటు ఇచ్చే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ, ఆయన ఓపిక పట్టకుండా ఎమోషనల్‌గా నిర్ణయం తీసుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరనుండటం

## వరంగల్ ఎంపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు

రాష్ట్ర భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేత



**హనుమకొండ, ఏప్రిల్ 10 :**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య జన్మదినం సందర్భంగా ఎక్సైజ్ కాలనీలోని తన నివాసంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపెల్లి శివాజీ నేతృత్వంలో రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హైదరాబాదులోని ఉప్పల్ బాగయాత్ లో నిర్మించ తలపెట్టిన ఆరె సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ఫండ్స్ నుండి కొంత మేరకు నిధులను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య సానుకూలంగా స్పందిస్తూ, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క నాయకుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, హైదరాబాదులో గల రాష్ట్ర ఆరె సంక్షేమ సంఘ భవనిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఆరె కులస్తుల జీవన విధానం తనకు బాగా తెలిసినదని పేర్కొంటూ, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, రాష్ట్ర నాయకులు నాగుర్ల శంకర్ రావు,ఇంగ్లె శివాజీ మారుజోడు నర్సింహ రావు,జిల్లా నాయకులు కుడ్లే మనోహర్ రావు, పేర్వాల లింగమూర్తి,తుమ్మనపల్లి శ్రీనివాస్,అస్నాల శ్రీనివాస్,గురుజాల నిరంజన్ రావు,వాడికారి లక్ష్మణ్ రావు,లోనె దీపక్ జీ, లడే శివ,అంబీరు శ్రీకాంత్, దౌలత్ భాజీ యుగేందర్, అడగాని శివాజీ, గైకోటి రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్



**హనుమకొండ రన్ న్యూస్** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎన్ఐటీ అతిథి గృహంలో కలెక్టర్ జస్టిస్ వేణుగోపాల్ కలిసి పూల మొక్కను అందజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు దంపతుల పెళ్లిరోజు వేడుకలు





**వరంగల్ జిల్లా రన్ న్యూస్** వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 10,తరంగాలు : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14 డివిజన్ ఏనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 గ్రామ మాజీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్. మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కుంభం శివ పటేల్ నర్సింగోజు.నరేంద్ర చారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు- మల్లీశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఇందిరమ్మ ఫెస్ 1 గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, 14 వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్ విచ్చేసి కేక్ కట్ చేసి సుమారు వంద మందికి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌరం సుభాష్, పులిచేరి రాధాకృష్ణ, పస్తం శంకర్, కడెం కుమార్, మచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్, వరంగల్ భాషాభాయ్, జానీ, బండ్ల సురేందర్, ఏకాబ్రా చారి,తిరుపతి,పస్తం కల్యాయక్, యూత్ నాయకులు సౌరం టోనీ, పిట్ట సుధీర్, వివిధ నాయకులు సుమారు వందమంది కార్యకర్తలు , స్థానిక మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ పట్టణంలోని పలువురు పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యానికి వెచ్చించిన మొత్తానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తులను మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ముఖ్యమంత్రి కార్యాలయంనకు,సిఫారసు చేసి పంపించి, అట్టి పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. నేడు బస్వరాజు సారయ్య నివాసంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించడం జరిగింది. 22 మంది లబ్ధిదారులకు, 16 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొంటూ, పేదలకు ఆర్థిక సహాయం అందించుటకు,వారి అభ్యున్నతికి పాటు పడడానికి, ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలియజేశారు. సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కోరువారు నేరుగా తనను సంప్రదించి దరఖాస్తులను అందించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్, నగర మహిళా అధ్యక్షురాలు, నారగోని స్వప్న-మురళి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్,జన్ను రవి, ధూపం సంపత్, జన్ను వరుణ్ బిల్లా శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు



గోరంట్ల రాజు, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, ఎన్ ఎస్ యు ఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ సోమలక్ష్మి, ఓ బీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాముల బాబు బొలుగోడ్డు శ్రీనివాస్, భైరబోయిన చంద్రమౌళి, జంజీరాల వేణు, వెల్దండి లక్ష్మణ్, కేశెట్టి వేణు, తోట బాలరాజు, ఈటల ఉమేందర్, ఈసంపల్లి ప్రభాకర్, గుండేటి సతీష్, గజ్జల లింగమూర్తి, కొత్తపల్లి రాజ్ కుమార్ చిరంజీవి, ఎండి మస్తాన్ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ మంద సన్నీ ఇనుగాల బాబు బత్తుల వినోద్ కుమార్ ఐలోని వెంకన్న కుసుమ మురళి బండ్ల సురేందర్ ఎండి పాషా, ప్రదీప్, మార్త ఆంజనేయులు నరిగే శ్రీనివాస్, నెల్లుట్ల ఎల్లయ్య, పెండ్యాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో మరింత వేగం పెంచాలి:

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ, ఏప్రిల్ 10 రన్ న్యూస్** భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కాజీపేట మండలం అమ్మవారిపేటలోని ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ చేస్తున్న పూడిక మట్టిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల పురోగతిని తెలుసుకుని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భద్రకాళి చెరువులో తీస్తున్న పూడిక మట్టిని ప్రభుత్వ భూముల్లో క్రమపద్ధతిలో నిల్వ చేయాలని, భూముల పరిరక్షణకు ఇది ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పూడికతీత పనులను మే 15 నాటికి పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మవారిపేటతో పాటు ఇతర ప్రాంతాలలో పూడిక మట్టిని నిల్వ చేస్తున్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం 7.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పూర్తయిందని, మిగిలిన పనులను వేగవంతం చేసి లక్ష్యాన్ని సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డిఈ మధుసూదన్ రెడ్డి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏఈ శ్యామ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బొల్లోనుపల్లె లో పలువురికి మెపా పరామర్శ.

జాతి బిడ్డలకు మెపా అండగా ఉంటుంది

వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్



**నల్లబెల్లి రన్ న్యూస్** వరంగల్ జిల్లా,నల్లబెల్లి మండలం,బొల్లోనుపల్లె లో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) కార్యవర్గ సభ్యులు గంగరబోయిన రంజిత్,వినయ్ , పోలుదాసరి సురేష్ ల పిలుపు మేరకు బోల్లోనుపల్లి ముదిరాజ్ బందువులు గంగరబోయిన చేరాలు, పోలుదాసరి మల్లమ్మ ముదిరాజ్ ల ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ పాల్గొని వారి చిత్ర పటాలు పూలమాలలు వేసిజోహార్ అమరహే అంటూ నివాళులు అర్పించారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజ్ బంధువులు ఈర్ష్య ద్వేషాలు , రాజకీయాలు పక్కనపెట్టి జాతి బిడ్డల ఓదార్పులో ముందుండాలని అందుకు బొల్లోనుపల్లె ముదిరాజుల ఐక్యత పలువురికి ఆదర్శం కావాలని అన్నారు. అనంతరం గంగరబోయిన చేరాలు, ఫోలుదాసరి మల్లమ్మ కుమారుడు గంగరబోయిన రాజమూర్తి, పోలుదాసరి మల్లమ్మ కుమారులు రాజయ్య,భద్రయ్య, లింగయ్య లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు ఫోలుదాసరి భద్రయ్య, గ్రామ సర్పంచ్ ఫోలుదాసరి సంతోష్, మాజీ సర్పంచ్ పోలుదాసరి రమేష్, మాజీ ఎంపిటిసి బోల్ల శ్రీలత రమేష్,మెపా కమిటీ సభ్యులు: పోలుదాసరి సురేష్, గంగరబోయిన రంజిత్ వినయ్,వార్డు మెంబర్ ఫోలుదాసరి శివ,ఆకుల సుధాకర్, భద్రయ్య, గంగరబోయిన రాజమూర్తి, బోల్లభద్రయ్య, రంగన్న,పోలుదాసరి రాము ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో

పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి అన్నారు విద్యార్థులు ఉన్నతమైన లక్షణాలు ఎంచుకొని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని తెలిపారు.కళాశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు

## ఛలో గాంధీభవన్ వెళ్తున్న ముదిరాజ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

అక్రమ అరెస్టులతో ముదిరాజుల ఉద్యమాన్ని ఆపలేరు

ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఎ లోనికి మారుస్తా అని ఇచ్చిన హామీని సిఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి




**నర్సంపేట రన్ న్యూస్** ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ వరంగల్ జిల్లా నర్సంపేట నుండి రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపు మేరకు హలో ముదిరాజ్ ఛలో గాంధీభవన్ ముట్టడికి శుక్రవారం రోజున హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపు మేరకు హలో ముదిరాజ్ ఛలో హైదరాబాద్ గాంధీభవన్ ముట్టడికి వెళ్తున్న ముదిరాజ్ నాయకులను పోలీసులు అరెస్టు కాంగ్రెస్ పార్టీ గత మూడు సంవత్సరాల క్రితం ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డెకరేషన్ లో భాగంగా ముదిరాజులకు బీసీ డీ నుండి బీసీ ఎ లోకి మారుస్తానని మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజుల పట్ల నిర్లక్ష్యం నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగానే శుక్రవారం చలో గాంధీభవన్ ముట్టడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ పోలీసులచే అరెస్టు చేయించి నిర్బంధించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముదురాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ముదిరాజ్ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన అనంతరం తమ సొంత పూచీ కత్తుపై విడుదల చేశారని తెలిపారు. అరెస్టు అయిన వారిలో ముదిరాజ్ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ స్నేహ నగర్ అధ్యక్షుడు బోళ్ల స్వామి ముదిరాజ్, పట్టణ కార్యదర్శి మంద మల్లేశం ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు, మహ్మదాపురం గ్రామ మత్స్య శాఖ అధ్యక్షుడు మంద బిక్షపతి ముదిరాజ్, నర్సంపేట మండల కార్యదర్శి మారపాక రమేష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు నకిరబోయిన రమేష్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ కమిటీ సభ్యులు జవ్వాజి సురేష్ ముదిరాజ్ లు ఉన్నారు.

## హిందూ ధర్మ సమ్మేళనం పిన్న వారి వీధి, రామన్నపేట రెండు బస్తీల సమ్మేళనం.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** "జమదగ్ని హిందూ సమ్మేళనం " 19-04-2026 ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు శ్రీ దుర్గేశ్వర ఆలయం ముందు ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భముగా, పోస్టర్, ఆవిష్కరణ ఏ టూ జెడ్ మెడికల్, సర్జికల్ వారి సహకారంతో ముద్రించ బడిన పోస్టర్ యజమానులు మంతెన రమేష్, రామన్నపేట లోని బసవ మందిరం లో సమ్మేళన నిర్వాహకులచే విడుదల చేయబడినది. ఈ కార్యక్రమం లో సమ్మేళన నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

## సామిల్ అండ్ టింబర్ డిపో హమాలీ కార్మికుల కూలీ రేట్లను 100 శాతం పెంచాలి

.సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** ఖమ్మం రోడ్డు లోని సామిల్ అండ్ టింబర్ డిపో కార్మికుల ( ఏఐటీయూసీ అనుబంధం) మూడో రోజు సమ్మెలో భాగంగా కార్మికులకు సంఘీభావం తెలుపుతూ వారి ఉద్దేశించి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా హమాలి కూలీ రేట్లు పెంచకపోవడం వల్ల హమాలి కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని టింబర్ డిపో యజమాన్యం హమాలీ కార్మికులను కాదని క్రేన్లతో లోడులు దింపించడం వల్ల హమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బహిరంగ మార్కెట్లలో నిత్యవసర వస్తు ధరలు పెరగడం వల్ల చాలీచాలని కూలీరేట్లతో కార్మికులు తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇప్పుడున్న పరిస్థితులను బట్టి సామిల్ టింబర్ డిపో హమాలి కార్మికుల రేట్లను 100 శాతం పెంచి ఇవ్వాలని కార్మికులకు ఈ ఎస్. ఐ .పి. ఎఫ్.సదుపాయాన్ని కల్పించాలని డిపోల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని తక్షణమే కార్మికులతో చర్చలు జరిపి రేట్లు పెంచి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని లేనియెడల కార్మికులను కూడగట్టి సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి జాన్ పాల్ హమాలీ కార్మికులు ఎండి యాకుకబ్ బండారి బిక్షపతి పిట్టల శ్రీను కుమార్ బండి శ్రీను కుప్పాల కుమార్ వేంకటేష్ నూనె బాబు కోక మానిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓం నమో లక్ష్మీనరసింహాయ నమః

**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** అయ్యా నా పేరు సేనాపతి రంగాచార్యులు హనుమకొండ దేవన్నపేట నుండి గోపాలపురం లో గల మధురానగర్ శ్రీ కుర్మాచల నవనారసింహ సమేత అష్టలక్ష్మి సహిత వారాహి మాత దేవాలయం



నిర్మించబడుతుంది అసలు ఈ గొప్ప కర్తవ్యం వెనుక కారణం ఏమిటంటే మాది శ్రీ వైష్ణవ కుటుంబం మా పూర్వీకులు తాత, నుండి నరసింహ స్వామి వారి ఉపాసకులు ఈ భగవత్ భక్తి అనేది పూర్వీకుల నుండి వచ్చిన వెల కట్ట లేని ఆస్తి నా బాల్యం నుంచి నా జీవితం నరసింహ స్వామి వారికీ అంకితం అని కానీ మా తల్లి తండ్రుల కోరిక మేరకు వివాహం సంతానం జరిగింది.ఆ తర్వాత నా కోరిక ఒక ఆశయ సాధన మారింది ఆ ఆశయ సాధనే దేవాలయ నిర్మాణశీ కు నాంది స్వామి వారి కోవెల కోసం చాలా చోట్ల స్థల అన్వేషణ చేయడం జరిగింది కానీ స్వామి వారి కి ఇష్టం లేక కొంత కలత చెందితే స్వామి వారు స్వప్నం లో సాక్షాత్కరించి గోపాలపురం నుంచి దేవన్నపేట రోడ్ మధుర్ నగర్ లో చెరువు సమీపం లో ఉన్న గుట్ట పైన కూర్మ రూపంలో ఆనవాళ్ళు దర్శనం జరిగింది.కావున దేవాలయ నిర్మాణ తల పెట్టిదిని అని తెలియబరుస్తున్నాను.

## ముదిరాజ్ ల రిజర్వేషన్ కై గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నాయకుల అరెస్టు హేయమైన చర్య

మెపా తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



**హైదరాబాద్ రన్ న్యూస్** ముదిరాజ్ లను బిసి డి నుండి బీసీ ఏ లోకి మారుస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ హామీని అమలు చేయకపోవడంతో శు క్రవారం నాడు ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో హలో ముదిరాజ్ ఛలో గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని ముదిరాజ్ నాయకులు డా.వై. శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా శివతోపాటు గాంధీభవన్ ముట్టడి లో పాల్గొన్న ముదిరాజ్ నాయకులను విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన చర్యని ఈ అరెస్టులను మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపన రాష్ట్ర కమిటీ ఈ చర్యను ఖండిస్తుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజులకు లబ్ధి చేకూరే ఏ కార్యక్రమమైనా, ఏ ముదిరాజ్ సంఘం చేపట్టిన వారికి "మెపా" తెలంగాణ రాష్ట్ర కమిటీ, అన్ని జిల్లా కమిటీలు ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తాయని అన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి.





అనంతరం సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 10.** చెన్నారావుపేట మండల కేంద్రం సొసైటీ ఆవరణలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కలు(మొక్క జొన్నలు ) కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు కనీస మద్దతు ధర క్వింటాల్ 2400 అందిస్తున్నామని రైతుల శ్రేయస్సే ప్రజా పాలన లక్ష్యమని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో నెంబర్ 1 కాలనీ కి చెందిన గ్రామ పెద్ద బర్ల దేవదాస్ ఇటీవల మరణించగా ఆయన జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బర్ల శ్రీకాంత్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని ప్రారంభించి యువకులతో కలిసి క్రికెట్ ఆడారు.అనంతరం నెంబర్ 1 కాలనీ లో 20 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్య రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ సర్పంచులు గూడ సంధ్య మహేందర్ ,లావుడ్యా చందు, మైధం రాకేష్ ,భూక్య బుజ్జి సురేష్ ,పురం అనిత రాంబాబు, మోహన్ నాయక్ ,రవి ,వీరా సింగ్, వీక్రమ్ ,బాలు నాయక్ ,భూక్య లావణ్య ,హనుమ నాయక్, ఉమా మోహన్ నాయక్, దారా రంజిత్ ,ననుమస కర్నాకర్ ,నీల బాలు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప సర్పంచ్ బండి హరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ మాజీ సర్పంచ్లు మజ్జిక రాంబాబు హంస విజయరామ రాజు,ఉప సర్పంచ్ లు దొంతి శ్రీను ,చాపలా మధుకర్ ,కక్కేర్ల రజిత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై ఎన్ఐఏ అక్రమంగా పెట్టిన ఉపా చట్టం కేసును ఎత్తివేయాలి.

అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి చిర్ర సూరి.

హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో ప్లే కార్డ్స్ తో నిరసన.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 10.** సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కుట్రపూరితంగా దేశ ద్రోహం,'ఉపా' (యు ఏ పి ఏ) చట్టం కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం నాడు హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కే.ఎస్) జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తన నిరంకు శత్వంతో ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.గత 50 ఏళ్లుగా కామ్రేడ్ పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగబద్ధంగా ప్రజా ఉద్యమాలను నడుపుతున్నారని గుర్తు చేశారు.ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వా మికం మరియు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు.రాజ్యాంగ పరిధిలో ఉంటూ ప్రభుత్వాల ఉల్లంఘనలను ప్రశ్నించడం నేరం ఎలా అవుతుంది?" అని ఆయన ప్రశ్నించారు.'ఉపా' చట్టం కింద కేసు నమోదు చేసిన ఎన్ఐఏ ఈ నెల 22వ తేదీన దర్యాప్తునకు హాజరు కావాలని నోటీసులు జారీ చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకిస్తూ పార్టీ పోరాటాలు నిర్మిస్తుందని, ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో ఉక్కు పాదం మోపటం సరైన పద్ధతి కాదని తక్షణమే ఈ అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా చేయిస్తున్న ఈ అప్రజాస్వామిక చర్యకు వ్యతిరేకంగా ప్రజలు, మేధావులు మరియు ప్రజాస్వామికవాదులు గొంతు ఎత్తాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే పోటు రంగారావు పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి, అర్షం అశోక్,పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు,రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ కలకలం

-కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన



**రన్ న్యూస్ , ఏప్రిల్ 10, పెద్ద కొడప్‌గల్ :** పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం చోటుచేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన మన్ని బీ బుధవారం తన ఇంటికి తాళం వేసి సిర్గాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఈ సమయంలో ఇంటి వద్ద ఎవరూ లేని పరిస్థితిని గమనించిన దొంగలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటిలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది.శుక్రవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మన్ని బీ ఇంటి తలుపులు అనుమానాస్పదంగా తెరిచి ఉండటం గమనించిన పొరుగువారు వెంటనే ఆమె బంధువులకు సమాచారం అందించారు. దీంతో బంధువు సయ్యద్ అయూబ్ అక్కడికి చేరుకుని ఇంటిని పరిశీలించగా, ఇంట్లో సామగ్రి చెదిరిపోయి ఉండటం, అల్మారాలు తెరిచి ఉండటం కనిపించింది. దీంతో వెంటనే పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఎత్తుకెళ్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే ఎంత మొత్తంలో నష్టం జరిగిందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలంలో ఆధారాలను సేకరించి, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ... త్వరలోనే నిందితులను గుర్తించి పట్టుకుంటామని తెలిపారు.ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

## పాడైపోయిన చంద్రుపట్ల పాఠశాల వంటగది, మరమ్మతులకు సర్పంచి హామీ





**వాజేడు, ఏప్రిల్ 10 (రన్ న్యూస్):** చంద్రుపట్ల గ్రామంలోని ఎంపీ యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచి అనుముల సంధ్యారాణి శుక్రవారం సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల భవనాలపై ఇటీవల చేసిన పెయింటింగ్ పనులను బోర్‌వెల్ మరమ్మతుల పరిస్థితిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వంట సిబ్బందికి పిల్లలకు మంచి భోజనం అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ మాట్లాడుతూ వంటశాల చాలా పాడైపోయిందని తెలిపారు. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ ఎండాకాలంలోనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన సర్పంచి సంధ్యారాణి గ్రామపంచాయతీ స్థాయిలో చర్చిస్తామని చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు పొందేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ డౌన్ లైన్ వద్ద ప్రమాదం.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 10.** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ డౌన్లైన్ వద్ద ప్రమాదం జరిగింది.పట్టాలు దాటుతుండగా కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొని వ్యక్తి మృతి. ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## కాంటాక్ట్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు :

రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి.



**రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 10(రన్ న్యూస్)** శుక్రవారం మల్యాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరిన నేపథ్యంలో బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ.....తెలంగాణ విద్యుత్ రంగంలో అహర్నిశలు శ్రమిస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు బీజేపీ పార్టీ పక్షాన తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. రాష్ట్రానికి వెలుగులు పంచుతూ ప్రమాదకర పరిస్థితుల్లో విధి నిర్వహణ చేస్తున్న ఆర్టిజన్లను పాత ఏపీ సెబ్ నిబంధనల ప్రకారం తక్షణమే క్రమబద్ధీకరించాలని, వారిని సెకండ్ గ్రేడ్ కార్మికులుగా చూడటం రాజ్యాంగ విరుద్ధమని ఈ సందర్భంగా తీవ్రంగా మండిపడ్డారు. గతంలో 1998 నుండి 2014 వరకు అనేక పర్యాయాలు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడున్న కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శించడం వారి శ్రమను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలకులదేనని, కేవలం హామీలతో కాలయాపన చేయకుండా 12(3) ఒప్పందం ప్రకారం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. రామగుండం గడ్డపై కార్మికుల పక్షాన బీజేపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు అసెంబ్లీ నుండి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ ఆర్టిజన్ల జీవితాల్లో వెలుగులు నింపే వరకు విశ్రమించబోమని కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు. ఒకే సంస్థలో రెండు రకాల చట్టాలు చెల్లవని, సమాన పనికి సమాన గౌరవం దక్కాలని కోరుతూ ప్రభుత్వం దిగివచ్చే వరకు కార్మికులతో కలిసి ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, అంకరి భరత్, పరకాల మురళి, బండారి శ్యామ్ పటేల్, చిలువేరు కుమార్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి, అల్చేరి గౌరీ శంకర్, శ్రీనివాస్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

--- సాక్ష్యాల నాశనానికి మరో శిక్ష



**రన్ న్యూస్ ప్రతినిధి --- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 10-04-2026** కొత్తగూడెం లీగల్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు. టేకులపల్లి మండలం కొత్త తండాకు చెందిన భానోత్ ఈశ్వర్ ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో తన అక్క గుగ్లోత్ మంగను 16 సంవత్సరాల క్రితం హనుమతండాకు చెందిన గుగ్లోత్ భాస్కర్‌కు వివాహం చేసినట్లు తెలిపారు. వివాహం తరువాత భాస్కర్ మద్యానికి అలవాటు పడి భార్యను తరచూ కొట్టడం, దుర్భాషలాడడం, అనుమానించడం వంటి వేధింపులకు గురి చేసినట్టు విచారణలో తేలింది. గ్రామ పెద్దల సమక్షంలో పలు మార్లు పంచాయతీలు జరిగినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. 2020 డిసెంబర్ 2న మంగ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో భాస్కర్ తన సోదరుడు నరేందర్‌తో కలిసి పథకం ప్రకారం ఇంట్లో ఒంటరిగా ఉన్న భార్యను చీరతో గొంతు నులిమి హత్య చేసి మృతదేహాన్ని ఇల్లందు ఖమ్మం రోడ్డులో శాంతినగర్ సమీపంలోని బావిలో పడేసినట్టు నిర్ధారణ అయింది. ఈ కేసులో భాస్కర్ 2020 డిసెంబర్ 13న పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నరేందర్‌పై సరైన సాక్ష్యాలు లభించకపోవడంతో అతనికి విముక్తి లభించింది. కోర్టు 18 మంది సాక్షులను విచారించిన అనంతరం గుగ్లోత్ భాస్కర్‌పై హత్య నేరం రుజువు కావడంతో హత్య నేరం కింద జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా విధించింది. అలాగే సాక్ష్యాలను నాశనం చేసిన నేరం కింద 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించింది. మొత్తంగా 2000 రూపాయల జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసును ప్రభుత్వ తరఫు న్యాయవాది పి.వి.డి. లక్ష్మి వాదించారు. కోర్టు నోడల్ అధికారి జి. రాఘవయ్య, సంబంధాల అధికారి ఎన్. వీరబాబు, పి.సి.ఎల్. వీరలాల్ సహకరించారు.

## ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**(రన్ న్యూస్ వరంగల్)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14 డివిజన్ ఏనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 గ్రామ మాజి అధ్యక్షుడు గొలుసుల సంతోష్. మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కుంభం శివ పటేల్ నర్సింగోజు.నరేంద్ర చారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు. మల్లీశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఇందిరమ్మ ఫెస్ 1 గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య. 14 వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్. సీనియర్ నాయకులు అడుప మహేష్ విచ్చేసి భారీ కేక్ కట్ చేసి సుమారు వంద మందికి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌరం సుభాష్. పులిచేరి రాధాకృష్ణ పస్తం శంకర్. కడెం కుమార్. మచ్చర్ల స్టాలిన్ ఈర్ల రాజేందర్. వరంగల్ భాషాభాయ్. జానీ, బండ్ల సురేందర్, ఏకాబ్రా చారి. తిరుపతి. పస్తం కల్నాయక్. యూత్ నాయకులు సౌరం టోనీ పిట్ట సుధీర్ వివిధ నాయకులు సుమారు వందమంది కార్యకర్తలు , స్థానిక మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...